**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.30.01.2021.**

# మహాత్మా గాంధీజీ వర్థంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన విజయవాడ నగర పోలీస్ శాఖ

ది.30.01.2021వ తేదిన స్వాతంత్ర్య సరమయోధులు, జాతిపిత మహాత్మా గాంధీజీ వర్థంతి సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు మహాత్మా గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, రెండు నిముషాల పాటు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ చేసిన అహింసా పోరాటాలు, సత్యాగ్రహాలు, త్యాగాలు మరియు వారి సిద్ధాంతాలను మననం చేసుకోవడం జరిగింది. వారి ఆశయాలను విధులు నిర్వహిస్తున్న అధికారులు మరియు సిబ్బంది అవగతం చేసుకొని సాధన కొరకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరినారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి డి.మేరి ప్రశాంతి, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి.లు శ్రీ ఎల్.అంకయ్య, శ్రీ సి.హెచ్.రవికాంత్, ఏ.ఓ. శ్రీ టి.రంగారావు, మరియు పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --